



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 08 జూన్ 2025
వైఎస్ఆర్ కడప
పేజీలు - 08

అట్టహాసంగా డిసిసిబి, డిసిఎంఎస్ చైర్మన్ల

# ప్రమాణ స్వీకారోత్సవం

## హాజరైన ఎంఎల్ఎలు, ఎంఎల్సీలు, నాయకులు

## పదవులు రావాలంటే ఓపిక ఉండాలి

## టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి



డిసిసిబి చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేస్తున్న మంచూరు సూర్యనారాయణరెడ్డి,

కడప రూరల్, మేజర్న్యూస్: **కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంక్(డీసీసీ) చైర్మన్గా మాచునూరు సూర్యనారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం అట్టహాసంగా సాగింది. జిల్లా కేంద్రమైన కడపలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు టీడీపీ సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు.** తెలుగుదేశం పార్టీ ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో భాగంగా ఉమ్మడి కడప జిల్లాకు చెందిన బద్వేల్, రైల్వేకోడూరుకు చెందిన నాయకులకు డిసిసిబి, డిసిఎంఎస్ చైర్మన్ పదవులు దక్కాయి. శనివారం నగరంలోని మాదవి కన్వెషన్లో డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్గా యర్రగండ్ల జయప్రకాష్ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వేదికపై మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి, సీనియారిటీ ఆధారంగా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పదువులు ఇస్తారని తెలిపారు. పార్టీలోకి వచ్చిన వెంటనే పదవులు ఇవ్వరన్నారు. కష్టపడిని వారికి గుర్తింపు ఉంటుందని చెప్పారు. చైర్మన్ పదవులు బద్వే ల్, రైల్వేకోడూరు నియోజకవర్గాలకు చెందిన నాయకులకు ఇచ్చారని. పదవులు పొందిన వారు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దని కోరారు. ప్రొద్దుటూరు ఎంఎల్ఏ వరదరాజులరెడ్డి మా ట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుందని, సూపర్ సిక్స్ పథకాలు దశల వారీగా అమలు జరుగుతుందని. ప్రస్తుతం పొందిన చైర్మన్ పదవులు రైతులకు సంబంధించినవని చెప్పారు. రైతులు క్షేమంగా ఉంటేనే ప్రభుత్వానికి మంచి జరుగుతుందని, రైతులకు కావాల్సిన రుణాలు మంజూరు చేయాలని కోరారు. తక్కువ ..మిగతా 2పేజీలో..



ఇంటెలిజెన్స్తో పాటు ఆరురకాల సర్వేలు

ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల్లో సంతృప్తి శాతం

ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై ఆరా

సీఎం బాబు, మంత్రి నారా లోకేష్కు చేరిన నివేదికలు

కొనసాగుతున్న టీడీపీ అధిష్టానం సర్వే

12న కేకే సర్వే వెల్లడి..

వెనుకబడ్డ ఎమ్మెల్యేలు?

# ఏడాది పాలనపై.. సర్వే

కడప బ్యూరో - మేజర్న్యూస్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఈనెల 12తో ఏడాది కావస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ప్రభుత్వం రెండో ఏడాదిలోకి అడుగుపెడుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పథకాలను అమలు చేస్తూ.. వైసీపీ పాలనలో విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నామని కూటమి నేతలు చెబుతుండగా, ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వైసీపీ నేతలు రోడ్డెక్కుతున్నారు. ఈ క్రమంలో ఏడాది పాలనా అడుగులపై సర్వేలు ప్రారంభమయ్యాయి. కొన్ని ప్రైవేటు సంస్థలతో పాటు ప్రభుత్వ ఇంటలిజెన్స్ సంస్థలు ప్రజా అభిప్రాయాన్ని సేకరిస్తున్నాయి. మరోవైపు ముఖ్యమంత్రి బాబు, మంత్రి నారాలోకేష్ వేగులు కూడా రంగంలోకి దిగి సర్వేలు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వ పని తీరు.. మంత్రుల, ఎమ్మెల్యేల పనితీరు.. ప్రభుత్వ పథకాల విషయంలో ప్రజల్లో సంతృప్త శాతం... జిల్లాల్లో టీడీపీ నేతల తీరు వంటివాటిపై సమగ్రంగా సర్వేలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కొన్ని పూర్తిగా కాగా మరికొన్ని రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. టీడీపీ అధిష్టానం కూడా పార్టీ శ్రేణుల నుంచి ఐవీఆర్ సర్వే ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పాటై ఈనెల 12తో ఏడాది గడుస్తుంది. ఈనేపథ్యంలో ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడం జరుగుతోంది. ఇప్పటి వరకు ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు అమలు చేసిన సంక్షేమ మిగతా 2పేజీలో..

డిటిసి కార్యాలయాన్ని మంత్రి ...

# ఆకస్మిక తనిఖీ

రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రత్యేక చర్యలు చేపట్టాలి : మంత్రి మండిపల్లి



4లో

# ఓవర్ కాన్ఫిడెన్స్ వద్దు !

## పార్టీ నేతలకు టెలికాన్ఫరెన్స్లో సీఎం చంద్రబాబు హెచ్చరిక



3లో

ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కాన్ఫరెన్స్ లో సీఎం మాట్లాడుతూ..

మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యేలు బాధ్యతగా పనిచేయాలి

- వన్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలి పోవద్దు
- మంచి చేస్తే అభినందిస్తా.. .ప్రోత్సహిస్తా....
- మనం నిలదొక్కుకోవాలంటే ఇంకా కష్టపడాలి
- 12న అన్ని నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు

# కూటమి పాలనపై.. సర్వే!

(మొదటి పేజీ తరువాయి)

పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారా? లేదా? అనేదే కీలకంగా అభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రభుత్వం ఇంటెలిజెన్స్ సంస్థతో పాటు పలు ప్రైవేటు ఏజన్సీలు సర్వేలు నిర్వహిస్తున్నాయి. కొన్ని సంస్థలు సర్వేలు పూర్తి చేశాయి. ఈనెల 12న పూర్తి స్థాయి వివరాలు బయటపెడతామని చెబుతున్నాయి. కడప జిల్లాలో కూటమి తరుపున గెలుపొందిన కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి (బీజేపీ) పనితీరుపై సర్వే జరిగినట్లు సమాచారం. వీరి పనితీరుపై పలు కోణాల్లో అభిప్రాయ సేకరణ జరిగింది. ప్రధానంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి 1వ తేదీనే ఇళ్ల వద్ద రూ.4వేలు ఇవ్వడం జరిగింది. బకాయిలు రూ.3వేలు కూడా కలిపి రూ.7వేలు పెన్షన్ ను 64లక్షల మందికి పైగా ఇవ్వడం దేశ చరిత్రలో తొలిసారి. నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నారు. తొమ్మిది డీఎస్సీల ద్వారా 1996 నుండి నేటి వరకు చంద్రబాబు ప్రభుత్వాలు 2,32,179 మంది ఉపాధ్యాయ నియామకాలు చేశాయి, జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతకు ద్రోహం చేశారు. పేదవారి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 100పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల పెన్నిధి అయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమరావతికి రూ.15వేల కోట్లు మంజూరు. పోలవరం నిర్మాణానికి రూ.12,500కోట్లు కేంద్రం అనుమతి పొందారు. కర్నూలుజిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక పార్కులకు రూ.25వేల కోట్లు పెట్టుబడులు, 75వేల మంది యువతకు ఉపాధికి కేంద్రం ఆమోదించింది. వాట్సాప్ గవర్నెన్సీ వంటి వాటిని ప్రజలకు వివరించి వారి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. ఏడాది పాలనాపై ప్రజాభిప్రాయ సేకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయానికి అనుబంధంగా కొత్త బృందం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ బృంద సభ్యులు రాష్ట్ర వ్యాప్తంగా క్షణంగా సర్వే నిర్వహిస్తున్నారు. అదేవిధంగా గత ఎన్నికల్లో టీడీపీకి ఎన్నికల వ్యూహకర్తగా పనిచేసిన రాబిన్ శర్మ టీం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయం ఎలా ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకొని సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ప్రభుత్వ పథకాల విషయంలో ప్రజల్లో సంతృప్తి శాతంపై ఆరా తీస్తున్నారు. పాలనలో సమస్యలు, పథకాల అమలులో లోటుపాట్లు, వాటికి పరిష్కారాలపై అధ్యయనం చేయడంతో పాటు క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతోందో నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి నారాలోకేష్‌కు నివేదించడం ఈ బృందం ప్రధాన విధి. ఇలా 6 రకాల సర్వేలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ సర్వే రిపోర్టులన్ని రెండు రోజుల్లో బయటకురానున్నాయి. గత ఎన్నికల ఫలితాలు కూటమి 150కిపైగా స్థానాలను సాధిస్తుందని చెప్పిన కేకే సంస్థ ఈనెల 6నే తమ సర్వే నివేదికను సూచనాప్రాయంగా బయటపెట్టింది. పూర్తిస్థాయి నివేదికను 12న వెల్లడిస్తామని స్పష్టం చేసింది. ఇలా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై చేపట్టిన సర్వేలు పలు అసక్తికర అంశాలను వెల్లడించనున్నాయి. అయితే ప్రభుత్వ ఇంటెలిజెన్స్ నివేదికలతో పాటు టీడీపీ అధిష్టానం చేపట్టిన సర్వేనివేదికలు ఇప్పటికే ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ వద్దకు చేరినట్లు తెలుస్తోంది. నేడో..రేపో ఈసర్వే నివేదికలు వెల్లడి కానున్నాయి.

## చక్కెర లేకుండా బ్లాక్ కాఫీ తాగుతున్నారా

### రోజుకు ఒకటి లేదా రెండు కప్పులు బ్లాక్ కాఫీ తాగవచ్చు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఉదయం ఒక కప్పు టీ లేదా కాఫీ తాగడం మనలో చాలామందికి రోజును ప్రారంభించే సాధారణ అలవాటు. ఇది మనల్ని ఉత్సాహంగా ఉంచి, మెదడును చురుకుగా ఉంచుతుంది. కాంతమందికి బ్లా క్ కాఫీ, టీ తాగడం అలవాటు. బ్లాక్ కాఫీ, ముఖ్యంగా చక్కెర లేకుండా తాగడం, ఆరోగ్యంపై అనేక పాజిటివ్ ప్రభావాలు చూపుతుంది. ఇది కేవలం ఒక రుచికరమైన పానీయం మాత్రమే కాదు, మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. శరీరంలో అవసరమైన యాంటీ ఆక్సిడెం ట్లను అందించడంతో పాటు, జీవక్రియను వేగవంతం చేసి, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహాయపడుతుంది. బ్లాక్ కాఫీ తక్కువ కాలరీల ఆహారం. కెఫైన్ శరీరంలో మెటబాలిజం రేటును పెంచుతుంది. ఫ్యాట్ బర్నింగ్ ను వేగవంతం చేస్తుంది.

## పెన్నా నదిలో మునిగి తండ్రీకుమారుడు మృతి



**జమ్మలమడుగు - మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగులో విషాదం చోటు చేసుకుంది. కడప జిల్లా జమ్మలమడుగు ముద్దనూరు రోడ్డులోని పెన్నా నదిలో ఈతకు వెళ్లిన తండ్రీకుమారుడు గల్లంతయ్యారు. జమ్మలమడుగు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న జమ్మలమడుగు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టారు. గజ ఈతగాళ్ల సహాయంతో మొదట కుమారుడు జోయల్(16), తర్వాత తండ్రి మనోహర్ (40) మృతదేహాలను వెలికి తీశారు.మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో అక్కడున్న వారి మనసు కలచివేసింది. జమ్మలమడుగు బీసీ కాలనీలో ఉన్న సోదరిని చూడ టానికి మనోహర్ కుటుంబంతో సహా శుక్రవారం రాత్రి చేరుకున్నారు. శనివారం కుటుంబ సభ్యులంతా గండికోటకు వెళ్లి తిరిగి వస్తున్నారు. గండికోటలో జలపాతాలు లేవు అని, కాసేపు నదిలో ఈత కొడతామని పెన్నా వంతెన కిందకు చేరుకున్నారు. తండ్రి మనోహర్ గుంతలోకి జారిపోతుండగా, కుమారుడు జోయల్ పట్టుకునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఇద్దరూ లోతైన గుంతలో కూరుకుపోయారని కుటుంబ స భ్యులు తెలిపారు. మనోహర్ కుటుంబం హైదరాబాద్‌లోని బంజా రాహిల్స్‌లో నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు.

## శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ విద్యార్థినికి రాష్ట్ర ప్రతిభా అవార్డు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప నగరం ఎన్జీవోస్ కాలనీలో ఉండే శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ విద్యార్థిని కాకర్ల సునంద కు రాష్ట్ర ప్రతిభ అవార్డు ఎంపికయ్యారని కడప జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ పర్యవేక్షణ అధికారి బండి వెంకటసుబ్బయ్య తెలియజేశారు 2025 మార్చి ఇంటర్ ఫలితాల ద్వితీయ సంవత్సరం లో 1000 మార్కులకు గాను 982 జనరల్ కేటగిరీలో ఈ ప్రతిభా అవార్డు రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదో తారీఖు కడప నగరం మాధవి కన్వెన్షన్ హాల్ నందు జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఉన్నత అధికారులు సమక్షంలో ఈ అవార్డు తీసుకుంటున్న శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ విద్యార్థి కాకర్ల సునందకు శ్రీ చైతన్య విద్యా సంస్థలు తరఫున ప్రిన్సిపల్ బి .నాగరాజు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఇంకా మంచి గొప్ప అవార్డు రావాలని విద్యార్థినిని ఆశీర్వదించారు.

## ఓవర్ కాన్ఫిడెన్స్ వద్దు! పార్టీ నేతలకు టెలీకాన్ఫరెన్స్‌లో సీ.ఎం చంద్రబాబు హెచ్చరిక

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :**

ఈ ఏడాదిలోనే రాష్ట్రంలో చాలామార్పు తీసుకొచ్చాం. గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలుముకుంది. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారు. 1995, 2014లో కూడా ఇన్ని ఇబ్బందులు చూళ్లేదు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని అసమర్థ పాలనతో పాతాళానికి తొక్కేశారు. అయినా సమస్యలు చూసి పారిపోలేదు. మనం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయి. ప్రజలకు మనం చేసే మంచి చెప్పాలి. గత ప్రభుత్వ అరాచకాలను గుర్తు చేయాలి. ప్రభుత్వ పనితీరు, పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నా ప్రతి సమాచారాన్ని తెప్పించుకుంటు న్నా. మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలి. ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి. ఎమ్మెల్యేగా గెలిచాం కదా అని ఎవరైనా ఓవర్ కాన్ఫిడెన్స్‌కు పోతే వారికే ఎక్కువ నష్టం జరగుతుంది. మీరు వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదు అనేది నా ఆలోచన. అధికారంలో ఉన్న మనల్ని ప్రజలు అన్ని రకాలుగా గమనిస్తుంటారు. అందుకే జాగ్రత్తగా ఉండా ల్సిన అవసరం ఉంది. గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా మనకు ఓట్లువేసి గెలిపించారు. అధికారంలో ఉన్నప్పుడు మరింత బాధ్యతగా వ్యవహరిం చాలి. శాశ్వతంగా ప్రజలు మనతో ఉండేలా చూసుకోవాలి. ప్రజల్లో మరింత నమ్మకాన్ని కలిగించాలి. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీ రుపై సర్వేలు చేసి నివేదికలు తెప్పించుకుంటున్నాను. మంచి చేస్తే అభినందిస్తా ప్రోత్సహిస్తా మంచి చేస్తే అభినందిస్తా ప్రోత్సహిస్తా అవకాశాలు కల్పిస్తా తప్పు చేస్తే మాత్రం దూరం పెడతా! రాజీ లేదు. ఈ విషయాన్ని మీరు బాగా అర్థం చేసుకోవాలి. ఏ ఒక్క వ్యక్తి చర్యల వల్ల వ్యవస్థకు నష్టం జరుగుతుంది అంటే అంగీకరించేది లేదు. 1995లో రాజకీయంగా నేను అనుసరించిన విధానం మంచి ఫలితాలను ఇచ్చింది. మొదటి సారి ఎమ్మెల్యేలుగా అయిన వాళ్లు ఇవి తెలుసు కోవాలి. ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజల్లో ఉండాలి...విమర్శలకు, వివాదాలకు, ఆరోపణలకు దూరంగా ఉండాలి. మెజారిటీ ఎమ్మెల్యేలు, ఎంపిలు తమ పని తీరుతో ప్రజలకు దగ్గర అయ్యారు. వీరి వల్ల పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తోంది. అయితే ఒకరిద్దరు వల్ల అక్కడక్కడా నష్టం కూడా జరుగుతోంది. ఒకరి కోసం పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందంటే మాత్రం అలాంటి నేతలను దూరంగా పెడతాను. కొన్ని సందర్భాల్లో అడ్మినిస్ట్రేషన్‌లో తప్పుల వల్ల, అధికా రుల తీరు వల్ల కూడా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోంది. మంత్రులు ఈ విషయం లో మరింత బాధ్యతగా ఉండాలి. తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు. పనితీరును ఎప్పటికిప్పుడు సమీక్షించుకోవాలి. మంచిచెడులు తెలుసుకుని బాధ్యతగా పనిచేయాలి. ఏడాది పాలన పూర్తైన సందర్భంగా 12వ తేదీన రాష్ట్రంలో ఎన్డిఎ తరుపున 175 నియో జకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలి. ఎన్డీయే ఎంపీలు, ఎమ్మెల్యేలతో అమరావతిలో సాయంత్రం 5 గంటలకు సమీక్షా సమావేశ ఏర్పాటు చేస్తున్నాం. మనం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. గత పాలకులు విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని సర్వశక్తులు ఒడ్డి ముందుకు తీసుకెళు తున్నాం. ఆ ఫలితాలు అడ్డుకోవడానికి రాక్షసుల్లా ప్రవర్తిస్తున్నారు. అయినా రాష్ట్ర పునర్ నిర్మాణ యజ్ఞం ఆగదు. ఈ నెల 12 లేదా 14వ తేదీలోపే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తాం.

అన్నదాత పథకం కూడా ఈ నెలలోనే ఇస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్ అందించింది. అలా అని ఎప్పుడూ వాళ్లవైపు చూడకూడదు. మనం నిలదొక్కుకోవాలంటే ఇంకా కష్టపడాలి. రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు పాలనా అనుమతులు ఇచ్చాం. తద్వారా 4.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. 2027కి పోలవరం పూర్తి అవుతుంది. అమరావతి రాజధాని నిర్మాణం వేగంగా జరుగుతోంది. కేంద్రం విశాఖ స్టీల్ ప్లాం ట్‌కు రూ.11,400 కోట్ల ప్యాకేజీ ఇచ్చింది. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పుతోంది. నేను ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి కేంద్రమంత్రులతో సమావే శమై పరిస్థితులు, ఉన్న అవకాశాలు వివరిస్తున్నాను. మనకు పదవుల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం. అందుకే చేయూతనివ్వండని కోరుతున్నాను.

## అట్టహాసంగా డిసిసిబి, డిసిఎంఎస్ ఛైర్మన్ల ప్రమాణ స్వీకారోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

వడ్డీరేటుతో రుణాలు ఇవ్వాలన్నారు. చైర్మన్లకు కావాల్సిన సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. రైతులను విస్మరిస్తే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. కడప ఎంఎల్ఏ మాధవి మాట్లాడుతూ కార్యకర్తల సేవలను గుర్తించి పదవులు ఇచ్చారని చెప్పారు. కడప నియోజకవర్గంలో కార్యకర్తలు బాగాపని చేసి పదవులు పొందాలని పిలుపు నిచ్చారు. ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చినప్పుడు గుర్తెరిగి సేవ చేయాలని సూచించారు. రైల్వేకోడూరు ఎంఎల్ఏ అరవ శ్రీధర్ మాట్లాడుతూ మామిడి రైతుల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఎల్ఎల్సీ రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి కోసం నిరంతరం పని చేశారని చెప్పారు. డిసిసి, డిసిఎంఎస్ ఆస్తులను కాపాడాలని, తక్కువ ధరలకే ఎరువులు రైతులకు అందేలా చూడాలన్నారు. చైర్మన్లు సూర్యనారాయణరెడ్డి, జయప్రకాష్ మాట్లాడుతూ పదవులు ఇచ్చిన చంద్రబాబు, లోకేష్ కు తాము రుణపడి ఉంటామని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నాయకులు విజయమ్మ, రితేష్రెడ్డి, ఎంఎల్ఎలు ఎంఎల్సీలకు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. సకాలంలో రుణాలు, ఎరువులు, విత్తనాలు, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళతామని అన్నారు. డిసిసి బ్యాంక్ అభివృద్ధే తమ ధ్యేయమని చెప్పారు. డిసిసి, బిసిఎంఎస్లను అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జీ రితేష్రెడ్డి మాట్లాడుతూ వీరారెడ్డిపై నమ్మకం ఉంచి తమతో నడుస్తున్నారని చెప్పారు.



మెట్టరైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు తెలియకుండానే రుణాలు తీసుకున్నారని తెలిపారు. వీరిని రికవరీ చేసి తీరుతామని బద్వేల్ సొసైటీల విచా రణ పూర్తయిందని చెప్పారు. 5 సంవత్సరాల్లో రైతులు బాగా నష్టపోయారన్నారు. డిసిసి బ్యాంక్ రుణాలు అందించడంలో కడప బ్యాంక్ వెనుకబడి ఉందని పేర్కొ న్నారు. బ్రహ్మం సాగర్ నీటితో బద్వేల్లో చెరువులను నింపాలని కోరారు. సభల్లో మాజీ ఎంఎల్ఏ విజయమ్మ, మాజీ ఎంఎల్సి బి.టెక్ రవి, టిడిపి రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, జమ్మలమడుగు ఇన్చార్జీ భూపేష్ రెడ్డి, ముక్కా రూపానందరెడ్డి, ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. వేదికపై మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయి హైస్కూల్ విద్యార్థులకు రెండు ప్రతిభ అవార్డులు

## పాఠశాల కరస్పాండెంట్ చెన్నంశెట్టి లక్ష్మీ నరసింహ లోకేష్ రాయల్



దువ్వూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖలో 2024-2025 వ సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గాను షైనింగ్ స్టార్స్ పథకం కింద ప్రతిభ అవార్డులు ప్రకటించగా దువ్వూరు మండలానికి ఆరు అవార్డులు వచ్చాయి అందులో రెండు దువ్వూరు గ్రామం శ్రీ షిరిడి సాయి హైస్కూల్ విద్యార్థులైన జి రిషిత, ఏ.రాకేష్‌కు అవార్డు రావడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీనరసింహ లోకేష్ రాయల్, హెడ్మాస్టర్ ఎం మస్తాన్ ప్రకటనలో తెలిపారు. శనివారం వారు దువ్వూరులో మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులకు ప్రతిభా అవార్డు రావడం పట్ల సంతోషంగా ఉందని తెలిపారు. శిరిడి సాయి విద్యార్థులకు ప్రతిభ అవార్డు రావడం పట్ల, మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా ర్థి సంఘ నాయకులు, పిల్లల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బందికి, ప్రతిభ అవార్డు లభించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# వరుణ్ హైస్కూల్‌కు ప్రతిభా అవార్డు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారి మఠం లోని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌కు ప్రతిభా అవార్డు దక్కింది 2025 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా అవార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసినదే బ్రహ్మంగారిమఠంలోని వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో పదవ తరగతి చదివిన ఎల్ వెంకటచరణ్యకు ప్రతిభ అవార్డు దక్కినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి ప్రధానోపాధ్యాయుడు డీ ప్రణయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ 1993లో ప్రారంభమైన మా పాఠశాల 33 సంవత్సరాలుగా బ్రహ్మంగారి మఠం మండలంలో అద్భుత ఫలితాలను సాధించడంతోపాటు క్రమశిక్షణకు నాణ్యమైన చదువుకు మారుపేరుగా వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అన్నారు ఇప్పటివరకు మా పాఠశాలలో అనేకమందికి ప్రతిభా అవార్డులు గతంలో వచ్చాయని ప్రస్తుతం తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారం లేక వచ్చాక మళ్ళీ ప్రతిభ అవార్డులను ప్రకటించిందని అందులో కూడా మా పాఠశాల విద్యార్థిని వెంకట శరణ్య ఉందన్నారు మా పాఠశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు దేశ విదేశాలలో ఇంజ నీర్లుగాను సైంటిస్టులుగాను పని చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు ఈ ప్రతిభ అవార్డు వచ్చేందుకు కృషి చేసిన పాఠశాల ఉపాధ్యా యులను ఆయన అభినందించారు భవిష్యత్తు లో కూడా ఇలాంటి అవార్డులు మరెన్నో సాధించాలని ఈ సందర్భంగా ఆ విద్యార్థిని ఆశీర్వదించారు

# తపస్య జూనియర్ కాలేజ్ విద్యార్థుల విజయ కేతనం



పులివెందుల మేజర్ న్యూస్ ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలు శని వారం విడుదల కాగా పులివెందుల పట్టణంలోని తపస్య జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్ష ఫలితాలలో టౌన్ ఫస్ట్ సాధించి విజయకేతనం ఎగరవేశారని కళాశాల కరస్పాం డెంట్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పత్రికాముఖంగా మాట్లాడుతూ సప్లిమెం టరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తమ విజయాలను ఆనందంగా పంచు కోవాలని, ఈ ఫలితాలు వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తా యని అటు తల్లిదండ్రులకు ఇటు కాలేజీలకు మంచి పేరు తీసుకువచ్చి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉన్నత స్థానాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవి శంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సివి సుదర్శన్ రెడ్డి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో సత్తా చాటిన భావన విద్యార్థులు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక సూపర్ బజార్ రోడ్డు లోని భావన జూనియర్ కాలేజీ విద్యార్థులు శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో సత్తా చాటారని కళాశాల కరెస్పాండెంట్ ఎం.రాజారెడ్డి తెలిపారు. ఈ ఫలితాలలో జూనియర్ ఎంపీసీ విభాగంలో 470 కి గానూ తమ విద్యార్థినులు టి.కె. భార్గవి 465, యన్. లక్ష్మి దీపిక 464, యం. గురు అనూహ్య 464, యం. శరణ్య 464 మార్కులతో ప్రతిభ కనబరిచారని వివరించారు. కాగా ఇంతటి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆయనతో పాటు కళాశాల ప్రిన్సిపల్ సుబ్రమణ్యశర్మ, డైరెక్టర్ షమీవుల్లా, అధ్యాపకుడు నరసింహారెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

# "శ్రీవిద్యా" విద్యార్థులకు చక్కని ఫలితాలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: శనివారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో స్థానిక సూపర్ బజార్ రోడ్డులోని శ్రీ విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులు యమ్‌పిసి మరియు బై.పి.సి. గ్రూపులో చక్కని ఫలితాలతో ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ కె.ఒ.వి.రమణా రావు తెలిపారు. ఈ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 470కి గాను తమ కళాశాల విద్యార్థులు కె.టి. గణేష్ 467, సి.ఎం. చందన 466, సి. రంగ హర్షవర్ధన్, సుమయా సుల్తానా, ఎం. పూజిత, ఎం. పుష్పలత, ఎస్. రుక్సానా, మహ్మద్ షెహజాద్, కృష్ణతేజ, హదీల్, తేజ శ్రీ, ఈశ్వర్ 465 మార్కులు సాధించారని, బైపిసి విభాగంలో 440 మార్కులకు గానూ ఎస్. తౌషిఫ్ సుల్తానా, పవన్‌కుమార్ 435, అంజుమ్, సోమేశ్వరీ, మహిత 433, ఖాదీజున్ 432, అక్షయతేజ 431, మైథిలీ రెడ్డి 430 మార్కులు సాధించారని వివరించారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యా ర్థులకు వారి తల్లిదండ్రులకు కళాశాల డైరెక్టర్లు యస్.శ్రీకాంత్ కుమార్‌రెడ్డి, యమ్.రామమోహన్, దస్తగిరి శుభాకాంక్షలు తెలిపారు.

# కేజీబీవీ విద్యార్థిని బుక్కే లలితకు ప్రతిభ అవార్డు

## కేజీబీవీ ప్రత్యేక అధికారి మల్లేశ్వరి



దువ్వూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖలో 2024-2025 వ సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గాను షైనింగ్ స్టార్స్ పథకం కింద ప్రతిభ అవార్డులు ప్రకటించగా దువ్వూరు మండలానికి ఆరు అవార్డులు వచ్చాయి అందులో మండల కేంద్రమైన దువ్వూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని బుక్కే లలిత కు ప్రతిభ అవార్డు వచ్చినది అని కేజీబీవీ ప్రత్యేక అధికారి మల్లేశ్వరి తెలిపారు. శనివారం ఆమె దువ్వూరులో మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులకు ప్రతిభా అవార్డు రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినికి ప్రతిభ అవార్డు రావడం పట్ల, మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యార్థి సంఘ నాయకులు, పిల్లల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది, ప్రతిభ అవార్డు లభించిన విద్యార్థినికి అభినందనలు తెలిపారు.



# ఇంటర్ ఫస్టియర్ ఇంప్రూవ్మెంట్ ఫలితాల్లో ప్రతిభ కనబరచిన ప్రణీత

చెన్నూరు మేజర్ న్యూస్: మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన తిప్పలూరు రమణ, లక్ష్మి దంపతుల కుమార్తె తిప్పలూరు ప్రణీత మొదటి సంవత్సరం ఇంప్రూవ్మెంట్లో ఫలితాల్లో 470 గాను 465 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. ఈమె పదో తరగతిలో కూడా 600 /584 మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచిన ప్రణీత పలువురు ప్రశంసలు కురిపించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఇంప్రూవ్మెంట్‌లో మంచి మార్కులు రావడం పట్ల తల్లి దండ్రులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో శారదా జూనియర్ కాలేజి విద్యార్థులకు అత్యుత్తమ మార్కులు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక శ్రీకృష్ణ గీత్రాశమంలో వున్న శారదా జూనియర్ కాలేజి విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ సురేష్‌బాబు రెడ్డి తెలిపారు. ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు ఎంఈసీ విభాగంలో 500కు గాను గీతిక 491, హెచ్‌ఈసిలో 500కు గానూ అయేషా 485, రోషిణి 482, బైపిసి విభాగంలో 440 కు గాను జ్యోతిర్మయి 431, గురుసందీప్ 403, ఎంపిసి విభాగంలో 470 కి గానూ భవానీ 457 మార్కులతో సత్తా చాటారని వివరించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థు లకు యజమాన్యం, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.



# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల

## ఆర్ఐఓ బండి వెంకటసుబ్బయ్య

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు 2025 ఫలితాల్లో మొదటి సంవత్సరం విద్యార్థులలో ఉత్తీర్ణతా శాతం 43% (దర ఖాస్తు చేసుకున్న వారు 5315 కాగా 2266 పాస్ అయ్యారు. రెండవ సంవత్సరం ఇయర్ ఉత్తీర్ణతా శాతం 62% అయితే (దరఖాస్తు చేసుకున్న వారు 3836 కాగా పాస్ అయిన వారు 2384 ఉన్నారు., కడప జిల్లా మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం, రెండింటిలోను ఫలితాల్లో 15వ స్థానంలో నిలిచిందని ఆర్ఐఓ బండి వెంకటసుబ్బయ్య ప్రకటనలో తెలియ జేశారు.

# ట్రాఫిక్ నిభందనలపై అవగాహన

ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు
వేంపల్లె సీఐ టి.నరసింహులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: ట్రాఫిక్ నిభందనలపై ప్రజలకు, వాహనదారులకు శనివారం వేంపల్లె సీఐ టి.నరసింహులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కలిగి ఉండడం ప్రజలందరికీ చాలా ముఖ్యమన్నారు. దీని వల్ల రోడ్డు బద్రతను మెరుగు పర్చడమే కాకుండా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని సూచించారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని తగ్గించుకోవచ్చన్నారు. అలాగే వాహనానికి సంబంధించిన ధృవ పత్రాలు, హెల్మెట్ తదితర వాటిని తప్పనిసరి కలిగి ఉండాలన్నారు. తమ వాహనాలను ఎక్కడ పడితే అక్కడ ఉంచరాదని, వేగ పరిమితిని మించకుండా వాహనం నడపాలని, మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని పలు సూచనలు చేశారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఎవరైనా ట్రాఫిక్ నిభందనలు ఉల్లంఘిస్తే జరిమానాతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రంగరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



కమలాపురం, మేజర్‌న్యూస్: ముస్లింలకు అత్యంత ముఖ్యమైన పండుగలో బక్రీద్ సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాలలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధ లతో నిర్వహించుకున్నారు శనివారం బక్రీద్ సందర్భంగా నగర పంచాయతీ పరిధిలోని ఈద్గానందు చిన్న చెప్పలి, కోగటం, పెద్ద చెప్పలి,తదితర గ్రామాలలో భక్తిశ్రద్ధలతో ప్రార్థన నిర్వహించారు బక్రీద్ పండగ త్యాగాలకు ప్రతికన్ని ప్రతి ముస్లిం తనకున్న దాంట్లో ఇతరులకు దానం చేయాలని మత సమస్యకి నిలువెత్తు నిదర్శనం బక్రీద్ అని అల్లా ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ జీవించాలని అల్లా చూపిన మార్గంలోనే నడవాలని భక్తులకు వివరించారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



చాపాడు, మేజర్‌న్యూస్ : ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగలో బక్రీద్ ఒకటి, ఈ సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాలలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు శనివారం బక్రీద్ సందర్భంగా స్థానిక ఈద్గానందు భక్తిశ్రద్ధలతో ప్రార్థన నిర్వహించారు బక్రీద్ పండగ త్యాగాలకు ప్రతికన్ని ప్రతి ముస్లిం తనకున్న దాంట్లో ఇతరులకు దానం చేయాలని మత సమస్యకి నిలువెత్తు నిదర్శనం బక్రీద్ అని అల్లా ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ జీవించాలని అల్లా చూపిన మార్గంలోనే నడవాలని భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిభందనలపై అవగాహన

హెల్మెట్ తప్పనిసరి వాడాలి
వాహనాల ధ్రువపత్రాలు రికార్డులు అందుబాటులో ఉంచుకోవాలి
సీఐ నరేష్ బాబు



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిభందనలపై ప్రజలకు, వాహనదారులకు శనివారం ఎర్రగుంట్ల సీఐ నరేష్ బాబు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కలిగి ఉండడం ప్రజలందరికీ చాలా ముఖ్యమన్నారు. దీని వల్ల రోడ్డు బద్రతను మెరుగు పర్చడమే కాకుండా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని సూచించారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని తగ్గించుకోవచ్చన్నారు. వాహనానికి సంబంధించిన ధృవ పత్రాలు, హెల్మెట్ తదితర వాటిని తప్పనిసరి కలిగి ఉండాలన్నారు. తమ వాహనాలను ఎక్కడ పడితే అక్కడ ఉంచరాదని, వేగ పరిమితిని మించకుండా వాహనం నడపాలని, మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని పలు సూచనలు చేశారు. మరి ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఎవరైనా ట్రాఫిక్ నిభందనలు ఉల్లంఘిస్తే జరిమానాతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# డిటిసి కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి




కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కడప పట్టణంలోని ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయాన్ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రవాణా శాఖ అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు ప్రజలకు ట్రాఫిక్ రూల్స్ గురించి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల మూలంగా ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రోడ్డు భద్రత కమిటీలోని ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పని చేసి ప్రమాదాలను పూర్తిగా అరికట్టాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం కార్యాలయపు సిబ్బందితో మాట్లాడి మీకు ఎలాంటి సమస్యలున్న వెంటనే తమకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చు అని వారికి తెలిపారు.

# సముద్ర రక్షణ గురించి అవగాహన కోసమే సముద్ర దినోత్సవం

## నేడు ప్రపంచ సముద్ర దినోత్సవం


ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మన నివసించే ఈ భూ గ్రహంపై భూమి కేవలం 29 శాతం మాత్రమే ఉండగా.. మిగిలినదంతా సముద్ర నీరే. ఈ గ్రహంలోని జీవులన్నీ ప్రత్యక్షంగా, పరోక్షంగా సముద్రాలపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. కానీ అటువంటి సముద్రాలన్నీ చెత్తాచెదారంతో నిండిపోతున్నాయి. విచ్చలవిడిగా వ్యర్థాలను తీసుకొచ్చి కడలి నీటిలో పడేస్తున్నారు మనుషులు. దీంతో కాలుష్య కోరల్లో చిక్కుకొని సముద్రజీవులు కూడా అంతరించిపోతున్నాయి. సాగరం బాగుంటేనే సకల జీవరాశులు బాగుంటాయనే విషయాన్ని విస్మరిస్తున్నారు చాలా వరకు. సముద్రాలను కలుషితం చేస్తూ సర్వనాశనం చేస్తున్నారు. సముద్రాలకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించే ప్రతి సంవత్సరం జూన్ 8న ప్రపంచ సముద్ర దినోత్సవం నిర్వహిస్తున్నారు.

**చెత్తతో నిండుతున్న సముద్రాలు**

సముద్రాన్ని చెత్తమయం చేస్తున్నారు. చాలా దేశాలు వ్యర్థాలను నౌకల్లో తరలించి సముద్రాల్లో పడేస్తున్నాయి. ఇలా రోజూ వేల టన్నుల చెత్త సముద్రాల్లో కలుస్తోంది. అందులో ఎక్కువ భాగం ప్లాస్టిక్కే ఉంటుంది. భూమిలో కరగని ఈ కాలుష్య కారకం సముద్రాల్లోని చేపలు ఇతర జీవుల్ని చంపేస్తోంది. ఆ కాలుష్యపు నీటిలో అరుదైన జీవజాతులు కూడా అంతరించిపోతున్నాయి. సముద్ర మొక్కలు నశించిపోతున్నాయి. ప్రతి ఏటా జూన్ 8న ప్రపంచ మహా సముద్రాల దినోత్సవం జరుపుకోవడం తప్ప%ా%దాన్ని కాపాడుకునేందుకు తీసుకునే చర్యలు మాత్రం శూన్యంగా ఉంటున్నాయి.

**సముద్రాన్ని కాపాడుకోవాలి**

సముద్రాల ద్వారా ఎన్నో రకాల ప్రయోజనాలు పొందుతున్నారు మానవులు. కడలిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు. ప్రపంచ సముద్రాల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐక్యరాజ్యసమితి జూన్ 8న కాన్ఫరెన్స్ నిర్వహిస్తోంది. 45 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. బ్రెజిల్‌లోని రియో డిజనీరో నగరంలో 1992లో జరిగిన ఐక్యరాజ్యసమితి సదస్సులో సముద్రాలపై అవగాహన పెంచాలని నిర్ణయించారు. చివరకు ఐక్యరాజ్యసమితి 2008, జూన్ 8న తొలిసారిగా ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని నిర్వహించింది.



**ప్రారంభం**

1992లో బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరిగిన ధరిత్రి సదస్సులో సముద్రాలమీద కూడా అవగాహన పెంచడంకోసం ప్రతి ఏటా సముద్ర దినోత్సవం జరపాలని కెనడా ప్రతిపాదించగా, దాని ప్రకారం కొన్ని ఐరోపా దేశాలు నామమాత్రంగానే సాగర దినోత్సవాన్ని నిర్వహించాయి. 2005లో సునామీ వచ్చినపుడు జరిగిన అనర్థాలను దృష్టిలో ఉంచుకొని ఐక్యరాజ్య సమితి 2008, జూన్ 8న తొలిసారిగా ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని నిర్వహించింది.

**కార్యక్రమాలు**

సముద్రంలో దొరికే వివిధ రకాల వస్తువుల సేకరణ, బీచ్, ఒడ్డును కాపాడుకోవడం, స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి బీచ్‌ను శుభ్రం చేయడం ప్రతి ఒక్క దేశం, ప్రతి ఒక్కరూ సాగరశాస్త్రానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని పెంచుకోవడంసముద్రాలను కాపాడుకునే దిశగా ప్రపంచ దేశాలు తమ విధానాలు నిర్ణయించుకోవడం.

# త్యాగం, సహనానికి ప్రతీక బక్రీద్ పండుగ

## మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు



సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం గ్రామంలో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో శనివారం మసీదుల వద్ద ముస్లిం సోదరులు అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లిం సోదరులు ఒకకొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం మత పెద్దలు త్యాగం, సహనం,ఈ రెండూ బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలని పేర్కొన్నారు.దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండగ జరుపుకుంటారని త్యాగానికి బక్రీద్ పండుగ నిదర్శనమన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీ తంగా ముస్లింలందరూ భక్తిశ్రద్ధలతో చేసుకునే బక్రీద్ అని.. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గం మైనార్టీ విభాగం అధ్యక్షుడు ముల్లా బషీర్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక

## ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణ పరిధిలోని కోతి సమాధి వద్ద ఉన్నటువంటి ఈద్గా వద్ద శనివారం బక్రీద్ పండుగను పరిష్కరించుకొని ముస్లిం మత పెద్దలు హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరిని ఒకరు హత్తుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను రాష్ట్ర వ్యాప్తంగా శనివారం ఘనంగా జరుపుతుందని, హజ్రత్ ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ మసీదుల్లో ప్రార్థనలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవులలో త్యాగనిరతిని వ్యాపింప చేయడమే బక్రీద్ పండుగ సారాంశమని మత పెద్దలు తెలిపారు. అన్ని గుణాలలో దాణగుణమే ఉత్తమమైనదని హజ్రత్ ఇబ్రహీం నిరూపించారని, సకల మానవాళికి హజ్రత్ ఇబ్రహీం దానగుణం అనుసరనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేదలకు దానధర్మాలు చేశారు. ముస్లింల మత పెద్దలు ఈ కార్యక్రమంలో సమ్మద్, ఖాసిం వలి, ఉమర్, పఠాన్, డేనియల్ బాబు, ఇతర ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

# త్యాగానికి ప్రతీక బక్రీద్



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల చిలంకూరు తిప్పలూరు గ్రామాలతో పాటు ఇతర గ్రామాలలో గ్రామంలో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో శనివారం మసీదుల వద్ద, ఈద్గా వద్ద ముస్లిం సోదరులు అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లిం సోదరులు ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోనే వలసపల్లి రోడ్డులో ఈద్గా పెద్ద ముస్లిం సోదరులందరూ బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు



# త్యాగానికి విశ్వాసానికి ప్రతీక బక్రీద్ పండుగ

చెన్నూరు మేజర్ న్యూస్ : దైవ ప్రవక్త చెప్పిన విధంగా త్యాగం, భక్తి, విశ్వాసానికి బక్రీద్ పండుగ ప్రతీక అని ముస్లిం మత పెద్దలు అన్నారు. పవిత్ర బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం మండలంలోని ముస్లిం సోదరులు హాజ్ హౌస్ వద్ద ప్రార్ధనలు చేశారు. దైవప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు సోదరులు చేసుకునే ఈ పండుగ భక్తి భావానికి, త్యాగానికి చిహ్నమనన్నారు. పేదల పట్ల జాలి,దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. బక్రీద్ పండుగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుని ఘనంగా జరుపుకున్నారు.



# మస్జీదే కుబాలో ఘనంగా ఈద్-ఉల్- జుహా ప్రార్థనలు

కడప టౌన్ మేజర్ న్యూస్: నగ రంలోని రామాంజనేయపురం, సాగర్ కాలనీ లో ఉన్న మజ్జిదే కుబా లో ఉదయం 7 గంట లకు ఘనంగా ఈద్-ఉల్-జుహ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మౌలానా అబ్దుల్ కబీర్ ఉమ్రి పండుగ గురించి పలు సందేశాలు ఇచ్చారు. మహిళల ప్రార్థనల కోసం ప్రత్యేక పరదాను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు, భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ఘనంగా ప్రార్థనలు నిర్వహించారు



# భక్తిశ్రద్ధలతో బక్రీద్

దువ్వూరు, మేజర్ న్యూస్ :

బక్రీద్ పండుగ పర్వదినాన్ని దువ్వూరు మండలంలోని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శనివారం ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సమీపంలోని ఈద్ దర్గాకు వెళ్లి సామూహిక ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ముస్లిం మత పెద్ద సాబ్జు మాట్లాడుతూ హాజరత్ ఇబ్రాహీం ప్రవక్త త్యాగనిరతికి గుర్తుగా ఈదుల్ అజ్జా (బక్రీద్) పండుగను ఘనంగా జరుపుకుంటున్నామని చెప్పారు. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ఈద్గా మైదానాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని మహబూబ్ నగర్ కాలనీలో ఉన్న ఈద్గా వద్ద బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు వేలాదిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం మత గురువు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకుంటారన్నారు. ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. ఈ పండుగరోజు సమస్త మానవాళికి శాంతి చేకూరాల న్నారు. భక్తిని, త్యాగగుణాన్ని ఈ పండుగ చాటు చెప్తుందని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను వెరవకుండా, జీవనాన్ని సన్మార్గంలో సాగించాలని, దేవునిపై విశ్వాసాన్ని కలిగి ఉండాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ మనవానికి ఇస్తుంది. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్ట డాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని ఈ పండగ కలిగిస్తుందన్నారు.అనంతరం పిల్లలు పెద్ద వారు ఒకరి నొకరు ఆ లింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ పండుగ సందర్భంగా పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# మురాదియ షాహి ఈద్గాలో ఈద్-ఉల్-జుహా ప్రార్థనలు



కడప టౌన్ మేజర్ న్యూస్: నగరంలోని దండులో వెలసి ఉన్న చారిత్రాత్మకమైన మురాదియ షాహి ఈద్గాలో ఉదయం 10:45 గంటలకు ఈద్-ఉల్-జుహ ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మురాదియ షాహి ఈద్గా వారసుడు ముతవల్లి సయ్యద్ షా మొహమ్మద్ జమాలుల్లా భాష సాహెబ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జమాలుల్లా భాష సాహెబ్ బక్రీద్ పండుగ గురించి పలు ఆధ్యాత్మిక సందేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో ముతమల్లి సోదరుడు సయ్యద్‌షా మొహమ్మద్ అకమల్ పీరా మురాది సాహెబ్, పలువురు రాజకీయ నాయకులు, ముస్లిం ప్రముఖులు, అత్యధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకున్నారు.

# బక్రీద్ సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ముస్లిం సోదరుల పవిత్ర పర్వదినం బక్రీద్ పర్వదినం సందర్భంగా శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఈద్గా మైదానంలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మౌళానా మేరాజ్ రజా మాట్లాడుతూ అల్లా చూపిన సన్మార్గంలో నడవాలని, చెడు వ్యసనాలను, గుణాలను వదిలి వేయాలని తెలిపారు. భగ వంతుడు చూపిన దయ, క్షేమ మార్గంలో పయణించాలన్నారు. పేదలకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. బాజీ ఇనాయతుల్లా ఖురాన్ గొప్పతనాన్ని, బక్రీద్ పండుగ ప్రముఖ్యతను, నమాజ్ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో అంజుమన్ కమిటీ కార్యదర్శి ఖురేషి ఇలియాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లారం బాష, ట్రెజరర్ వలి, మెంబర్ సాధక్, మత పెద్దలు పాల్గొన్నారు. ప్రార్థనలు ముగిసేవరకు కొర్రపాడు రోడ్డులో ట్రాఫిక్ నిబంధనలు పోలీసులు అమలు చేశారు. ప్రార్థనలు అనంతరం ముస్లింలు ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

## ఏడాది పాలన - ప్రజల జీవితం ఎటు పోతోంది?

### పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి



వేంపల్లి మేజర్ న్యూస్ మాటలు చెప్పే నాయకత్వం కాదు పని చేసి చూపే నాయకత్వం కావాలి మన భవిష్యత్తు -మన పిల్లల భద్రత కోసం మార్పు అవసరం ఆంధ్రప్రదేశ్ ను తిరిగి నిలబెట్టాలంటే కాంగ్రెస్ పార్టీనే తిరిగి అధికారంలోకి తేవాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి పేర్కొంటూ కూటం ప్రభుత్వం పై ధ్వజ మెత్తారు. ఈ సందర్భంగా వేంపల్లి లో పత్రిక సమావేశంలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి మాట్లాడుతు ఒకరు "ప్రజా తీర్పు" అంటారు ఇంకొకరు "వెన్నుపోటు" అంటారు. రెండు పార్టీలూ ఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేస్తూ ప్రజల బాధలు మాత్రం ఎవరికీ కనిపిం చడంలేదు! రాష్ట్రంలో పరిస్థితి ఇదే, ఉద్యోగం కోసం తల్లడిల్లుతున్న యువత భద్రత కోసం వెయ్యి జారులా చూస్తున్న మహిళలు, తలదించుకున్న రైతులు ధరలు లేక, మద్దతు లేక, వైద్యం ఖరీదుగా మారింది, విద్య మరింత ఖర్చు అయింది, అభివృద్ధి పేర్లలో మాత్రమే -గాలిలో ప్రాజెక్టులు "సూపర్ సిక్స్" హామీలు ఏమయ్యాయి? నిరుద్యోగ యువతకు ఉద్యోగాల హామీ? – లేదు, పాఠశాలకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15,000 రూపాయలు ? –లేదు, ప్రతి రైతుకు ఏటా 20,000 రూపాయల ఆర్థిక సాయం? – లేదు, ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు? – లేదు, రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళకు 1500 రూపాయలు ? – లేదు, , మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం? – లేదు, ఏదైనా ఒక హామీ అయినా నెరవేరిందా? ప్రజలే చెప్పాలి! అభివృద్ధి అంటే కాంగ్రెస్ పాలన గుర్తుకు వస్తుంది, రాజీవ్ గాంధీ – యువతకు టెక్నాలజీ తలుపులు తెరిచారు, ఇందిరా గాంధీ – రైతుకు అండగా నిలిచిన నేత వైఎస్ రాజ శేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ, ఉచిత విద్య, రైతు రుణ మాఫీ చేసిన మహోన్నత నేత, అది నిజమైన పాలన. అది ప్రజల పాలన. అది కాంగ్రెస్ పాలన, మాటలు చెప్పే నాయకత్వం కాదు, పని చేసి చూపే నాయకత్వం కావాలి, మన భవి ష్యత్తు మన పిల్లల భద్రత కోసం మార్పు అవసరం, ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి నిలబెట్టాలంటే, కాంగ్రెస్ పార్టీనే తిరిగి అధికారంలోకి తేవాలి! ఓటుతో మార్పు తీసుకురావాలి, భవిష్యత్తు కోసం పోరాటం చేయాలి అభివృద్ధి – న్యాయం –భరోసా కాంగ్రెస్ అని మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు.

## ఎస్‌జిటి ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సిలింగ్ వద్దు

### మాన్యువల్ కౌన్సిలింగ్ కావాలని ఉపాధ్యాయ సంఘాలు ఎంఈఓ వినతి



పులివెందుల మేజర్ న్యూస్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు స్థానిక పులివెందుల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అధికారులు నిర్వహించ తలసిన వెబ్ కౌన్సిలింగ్ హెల్ప్‌లైన్‌సెంటర్ దగ్గర ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పులి వెందుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వెబ్ కౌన్సిలింగ్‌లో ఉపాధ్యాయులు ఎక్కువ ఆప్షన్లు నమోదు చేసుకోవాల్సి వస్తుంది. ఇందులో నష్టపోయేటు వంటి అవకాశం ఉంది. కావున కచ్చితంగా ముందుగా ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలకు మాట ఇచ్చిన విధంగా మాన్యువల్ కౌన్సిలింగ్ చేపట్టాలి అని విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం ఇవ్వండం జరిగింది. ఇందుకు ప్రభుత్వం స్పందించకపోతే రేపు ఉదయం డీఈఓ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం ఉంటుంది పులివెందుల రీజియన్ నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయ మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవల సిందిగా పులివెందుల డివిజన్‌లోని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎస్‌టియు, వైఎస్ఆర్‌టిఏ, పిఆర్‌టియ, హెచ్ఎం అసోసియేషన్, పిఈటి అసోసియేషన్, ఏపీటి ఎఫ్, ఏపియుఎస్, హిందూ ఉపాధ్యాయ సంఘలు ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మే ఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు మేరీ బాబు అనే యువకుడు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు రాకపోవడంతో పోలీస్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం మండలంలోని తాళ్లమాపురంలోని క్రైస్తవ స్మశాన వాటికలో క్రైస్తవ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్‌రావు, ఫౌండేషన్ ట్రెజరర్ భార్గవ్ సాయి, కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్షుమ్మ, సుమన్ బాబు, శ్రీరామ్, రమేష్, దావీద్, జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు పట్టణంలో ప్లాస్టిక్ నిర్మూలనకు చేయి చేయి కలుపుదాం..!

### అర్బన్ సీఐ రాజగోపాల్... అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ. జయరాం రెడ్డి





బద్వేల్ మేజర్ న్యూస్.. బద్వేల్‌పట్టణంలో ప్లాస్టిక్ నిర్మూలనకు చేయి చేయి కలుపుదాం అని అర్బన్ సీఐ రాజగోపాల్ అర్బన్ ఎస్ఐలు సత్యనారాయణ. జయరాం రెడ్డి పేర్కొన్నారు.రోడ్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా జిఈ రన్వేబుల్ విండ్ మిల్స్ వారి ఆధ్వర్యంలో శనివారం బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ రాజగోపాల్ ఎస్ఐలు సత్యనారాయణ జయరామిరెడ్డి సిబ్బంది, పట్టణ ప్రజలతో కలిసి బద్వేల్ టౌన్ సిద్ధవటం రోడ్ ఆర్టీసీ బస్టాండ్ నుండి నెల్లూరు రోడ్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ వరకు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ర్యాలీనీ ర్యాలీగా మరి ప్లాస్టిక్ నిర్మూలించి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం చేయి చేయి కలుపుదాం అండి నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన రహదారి వెంబడి ర్యాలీ నిర్వహించారు. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద స్టాల్ ఏర్పాటు చేసి కేజీ ప్లాస్టికున్ సరి సమానంగా కేజీ బియ్యం ఇవ్వడం వారు అందజేశారు. అనంతరం మీటింగ్ ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వల్ల ప్రజలకు మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ని అదేవిధంగా ప్లాస్టిక్ ఎక్కువగావాడడం వల్ల కాలుష్యం పెరిగిపోతుందని రేపటి తరాల భవిష్యత్తు కోసం అయినా నేటి నుంచి మానవాళికి హాని కలిగించేప్లాస్టిక్ ఉత్పత్తులు వాడకం తగ్గించిబద్వేలు టౌన్ ను ప్లాస్టిక్ రహిత సమాజంగా బద్వేలు తీర్చి దిద్దడానికి ప్రజల చేయిచేయి కలిపి సహకరించాలని అవగాహన కల్పించడమైనది.

## వెబ్ కౌన్సిలింగ్ రద్దు చేయకపోతే ఉద్యమమే!

### ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఎస్‌జిటిలకు వెబ్ కౌన్సిలింగ్ విధానంలో బదిలీలు నిర్వహించాలనే నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే వరకు ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆద్వర్యంలో ఉద్యమిస్తామని ఐక్య వేదిక నాయకులు తెలిపారు. ఎస్‌జిటి లకు మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించాలని, ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో ఎస్ జి టి లకు మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీల నిర్వహిస్తామని ప్రభుత్వం చెప్పి ఉంది. మరి ఈరోజు లీప్ యాప్ లో వెబ్ కౌన్సెలింగ్ మోడల్ వీడియోను విడుదల చేశారు. మాన్యువల్ కౌన్సిలింగ్ అన్నారు? మరి ఇప్పుడు వెబ్ కౌన్సెలింగ్ అంటున్నారు ఏమిటని? ఉపాధ్యాయుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్న సందర్భం 100 , 200 ఆప్షన్స్ అయితే పెట్టుకోగలం కంపల్సరీ ఉపాధ్యాయులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 1500 నుండి 2000 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేయాల్సిన దుస్థితి ఉందని ఇప్పటికే తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్న ఉపాధ్యాయులు వెబ్ కౌన్సిలింగ్ ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్‌జిటి లకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని లేకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని అందులో భాగంగా రేపు 8వ తేదీన కడప డిఈఓ కార్యాలయ ముట్టడి చేయనున్నామని ఈ సందర్భంగా జిల్లాలోని ఉపాధ్యాయులు రాష్ట్ర అధికారుల నిరంకుశ వైఖరికి నిరసన గా వేలాదిగా తరలి రావాలని డిఈఓ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నిరసన కార్యక్రమంలో ఎస్‌టియు , పిఆర్‌టియు, యుటిఎఫ్ ఏపీ టి ఎఫ్ 257, ఏపీటి ఎఫ్1938, ఏపీయుఎస్ వైయస్సార్ టిఎఫ్ ఎస్‌టిఎఫ్ ఎస్సీఎస్‌టి యూనియన్ సంఘాల నేతల పాల్గొన్నారు.

## వెబ్ కౌన్సిలింగ్ వద్దు మాన్యువల్ కౌన్సిలింగ్ కావాలి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వెబ్ కౌన్సిలింగ్ లో ఎగ్జిట్ ఉపాధ్యాయులు ఎక్కువ ఆప్షన్లు నమోదు చేసుకోవాల్సి వస్తుంది. ఇందులో నష్టపోయేటువంటి అవకాశం ఉంది. కావున కచ్చితంగా ముందుగా ప్రభుత్వం సూచించిన విధంగా మాన్యువల్ కౌన్సిలింగ్ చేపట్టాలని పిలుపునివ్వడం జరిగింది. ఇందుకు ప్రభుత్వం స్పందించకపోతే రేపు ఉదయం డీఈఓ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం ఉంటుందన్నారు. పోరుమామిళ్ల రీజియన్ నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయ మిత్రులు పాల్గొని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపు నిచ్చారు.

## చదువు పేరుతో వ్యాపారం చేస్తున్న విద్యాసంస్థలు

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ చదువు పేరుతో విద్యా సంస్థలు వ్యాపారం చేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ చదువును వ్యాపారంగా మార్చుకున్న జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు విపరీతంగా పెరిగిపోయాయని కడప నగరం, బద్వేలు, ప్రొద్దుటూరు, జమ్మల మడుగు, పులివెందుల, మైదుకూరు, పోరుమామిళ్ల ప్రాంతాలలో పుట్టగొడుగులులాగా విద్యాసంస్థలు స్థాపించి ఈరోజు విద్యార్థు లను విద్యార్థులను,తల్లిదండ్రులను అధిక ఫీజులతో, పుస్తకాల పేరుతో లక్షల, కోట్ల రూపాయలు దందా చేస్తున్న కూడా ఏమి పట్టనట్టుగా నిద్రమత్తులో వ్యవహరిస్తున్న జిల్లా విద్యా శాఖ అధికారులు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు నిద్రమత్తులో లేచి చదువు పేరుతో వ్యాపారం చేసే విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు తీసుకొని, సీజ్‌చేసి, పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని లేనిపక్షంలో రాబోవు రోజుల్లో ప్రతిమండల, నియోజకవర్గంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు

# DSC (SGT) MODEL PAPER

91. నశించునది అను ఉత్పత్తి అర్థాన్ని ఇచ్చే పదాన్ని గుర్తించండి.
   1. శరీరం 2. కాలం
   3. నీరు 4. ఏదీకాదు

92. అత్యధికం అనే పదం ఏ సంధిని సూచిస్తుంది?
   1. యడాగమ సంధి 2. యణాదేశ సంధి
   3. త్రికసంధి 4. వృద్ధిసంధి

93. ఉజ్వలాంగి అనే పదము ఏ సమాసాన్ని సూచిస్తుంది?
   1. షష్టి తత్పురుష సమాసం
   2. చతుర్థీ తత్పురుష సమాసం
   3. బహుబ్రీహి సమాసం
   4. రూపక సమాసం



94. ఏ శతాబ్ది చివరలో 'కలియోగం' పేర ఏర్పడ్డ నృత్య బృందాలు కథాకళి నృత్య బృందాలు?
   1. 16 2. 15 3. 17 4. 14

95. ఒడిస్సీ నృత్యం ఏ సంవత్సరం వరకు రంగస్థలం పైన ప్రదర్శించబడలేదు?
   1. 1940 2. 1950
   3. 1840 4. 1950

96. ఒడిస్సి నృత్యానికి సంబంధించి జయంతికా సంఘంలోని సభ్యులు కాని వారిని గుర్తించండి.
   1. పంకజా చరనదాస్
   2. దేబా ప్రసాద దాస్
   3. మృణాళిని సారాభాయ్
   4. కేలు చరణ్ మోహపాత్ర

97. హరికథ పుట్టిన రాష్ట్రం
   1. కర్ణాటక 2. పంజాబ్
   3. మహారాష్ట్ర 4. గుజరాత్

98. Meaning of word romp:
   1. Play 2. Laid
   3. Ruin 4. Paid

99. Penny said, "do you really want it son?" Change into reported speech :
   1. Penny said to his son if he really wanted it.
   2. Penny told that his son if he really wanted it.
   3. Penny asked his son if he really wanted it.
   4. Penny says that his son is really wanted it.

100. In the given below options which sentence is belongs to "Instrasitive Verb"?
   1. He picked it up
   2. He lowered his fingers slowly into the milk.
   3. I walked all day
   4. The fawn followed him.

101. In the given below options which word order is in right alphabetical order :
   1. Clearing, Close picked sweet scrawny
   2. Clearing close scrawny seeet picked.
   3. Clearing picked, close scrawny sweet.
   4. Clearing, Close, Picked, scrawny, sweet.

102. "Intensely active and vibrant" means......
   1. Astrophysicist 2. Buoyant
   3. Torso 4. Cliche

103. Fill in the blank with the appropriate form of word. The meetng was ............... by the
   1. Draw 2. Guided
   3. Succeeded 4. Chaired.

104. They ................. Cheered the team.
   1. Both 2. All
   3. Little 4. Are

105. Ramesh and his wife are both.................... Use appropriate adjective form to fill the blank.
   1. Shorter 2. Shortest
   3. Short 4. More short.

106. Synonym of word "Ravine"
   1. Drongo 2. Valley
   3. Threaten 4. Caress

107. In the given below options, which word is not related to "Monsoon".
   1. Downpour 2. Powercuts
   3. Mist 4. Overheat.

108"The great stone face" lesson was wrtten by ................
   1. Nathaniel Hawthrone.
   2. Thomas Hardy
   3. Rabindranath Tagore
   4. Marjorie Kinnan Rawlngs.

109. A. Sports is a powerful tool
   B. The disabled
   C. He belives that
   D. For rehabilitation of
   In the given below options, which is the right order to make a meaningfull sentence.
   1. CADB 2. BACD
   3. CDAB 4. BDAC

110. Complete the sentence below using the appropriate form of verbs in bracket.
   If it ........... (rain) today, we ....... (not) go to the play.
   1. Rains, shall not
   2. will rain, will not
   3. Rains, could not
   4. rained, should not.

111. Prophecy means ..........
   1. Proverb 2. Prediction
   3. Rumor 4. Gossip

112. Which word is more naturally used in the given below sentence ?
   Don't worry about the dog. It ........... you.
   1. Won't hurt 2. isn't hurting
   3. hurt 4. not going to hurt

113. Rani : why are you filling the kettle with water?
   Johny : I .............. (make) coffee.
   1. am making coffee 2. will going to make coffee
   3. am making coffee 4. am going to make

114. 727 యొక్క వర్గం ఒక
   1. సరిసంఖ్య 2. ప్రధానసంఖ్య
   3. బేసిసంఖ్య 4. ఏదీకాదు

115. ఈ సంఖ్యలో ఏ సంఖ్యల వర్గాలు ఒకట్ల స్థానంలో 6 అంకె ఉంటుంది.
   ఎ. 1234 బి. 12796
   సి. 52698
   1. ఎ, బి మరియు సి 2. ఎ మరియు బి
   3. బి & సి 4. ఎ & సి

116. 2 కిలో గ్రాముల చక్కెరలో 9 ×106 స్ఫటికాలు ఉన్నాయి. అయితే 5 కిలో గ్రాముల చక్కెరలో ఉన్న స్ఫటికాల సంఖ్య?
   1. 2.25×106 2. 2.25×107
   3. 5.4×106 4. ఏదీకాదు

117. ఒక రైతు వద్ద 20 పశువులకు 6 రోజులకు సరిపడా దాణా ఉంది. అతని వద్ద ఇంకా 10 పశువులు అదనంగా ఉండి ఉంటే దాణా ఎన్ని రోజులకు సరిపోతుంది?
   1. 5 2. 4 3. 3 4. 2

118. రెండు ఖండన రేఖల మధ్య కోణం 900 అయితే అవి
   1. సమాంతరంగా ఉంటాయి
   2. లంబంగా ఉంటాయి
   3. ఆంగ్ల అక్షరం వి ఆకారంలో ఉంటాయి
   4. ఏదీ కాదు

119. రెండు కరణాల కొలతలు మాత్రమే ఇచ్చినపుడు నిర్మించగల చతుర్భుజం
   1. దీర్ఘచతురస్రం 2. రాంబస్
   3. చతురస్రం 4. పైవన్నీ

120. ఒక దీర్ఘ చతురస్రం నిర్మించుటకు అవసరమయ్యే స్వతంత్ర కొలతలు
   1. 3 2. 4 3. 2 4. 1

121. రెండు సంఖ్యల మొత్తం 95. ఒక సంఖ్య మరో సంఖ్య కన్నా 15 ఎక్కువ అయిన ఆ సంఖ్యల మధ్య నిష్పత్తి ఎంత?
   1. 9:11 2. 8:11
   3. 7:12 4. ఏదీ కాదు

122. ఒక తరగతి గదిలో బాలురు, బాలికలు 7:5 నిష్పత్తిలో ఉన్నారు. బాలుర సంఖ్య బాలికల సంఖ్య కన్నా 8 ఎక్కువ. తరగతిలోని మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత?
   1. 48 2. 54 3. 42 4. 40

123. నావద్ద రూ.300/- సొమ్ము 1రూ/-, 2రూ./- మరియు రూ.5/-నాణాల రూపంలో ఉన్నాయి. రూ. 2/- నాణాలు సంఖ్యకు రూ.5/- 3 రెట్లు, మొత్తం నాణాల సంఖ్య 160. ఒక్కో రకం నాణాలు నా వద్ద ఎన్ని ఉన్నాయి?
   1. 1రూ./- - 80, 2రూ/- - 60, 5రూ. /- - 30
   2. 1రూ./- - 80, 2రూ/- - 60, 5రూ. /- - 20
   3. 1రూ./- - 60, 2రూ/- - 60, 5రూ. /- - 20
   4. ఏదీ కాదు.

124. ఒక రెండంకెల సంఖ్యలోని అంకెల మొత్తం 9. అంకెలను తారుమారు చేయగా వచ్చే సంఖ్య ఆ సంఖ్య కన్నా 27 ఎక్కువ. ఆ రెండు అంకెల సంఖ్య ఏది?
   1. 45 2. 36
   3. 18 4. 72

125. అమర్ వయసు అతని కొడుకు వయస్సుకు 3 రెట్లు. 10 సంవత్సరాల క్రితం అతని వయస్సు కొడుకు వయసుకి 5 రెట్లు అయిన అమర్ ప్రస్తుత వయస్సు (సంవత్సరాలలో)
   1. 48 2. 60 3. 42 4. 72

126. ఒక భవనంలో 24 స్తూపాకార స్తంభాలు ఉన్నాయి. ప్రతిస్తంభం యొక్క వ్యాసార్ధం 28 సెంటీమీటర్లు మరియు ఎత్తు 4 మీటర్లు. స్తంభాలన్నింటి వక్రతలానికి రంగు వేయటానికి ఒక చదరపు మీటర్ కు రూ.8/- చొప్పున మొత్తం ఎంత ఖర్చు అవుతుందో కనుగొనండి.
   1. రూ. 1425.50/- 2. 1351.68/-
   3. 1375.75 /- 4. 1256.50/-

127. ఒక స్థూపం యొక్క వ్యాసార్థం 7 సెంటీ మీటర్లు మరియు దాని సంపూర్ణతల వైశాల్యం 968 చదరపు సెంటీమీటర్లు అయితే దాని ఎత్తు కనుగొనుము. (సెం.మీ.లలో)
   1. 9 2. 15 3. 12 4. 8

128. 600 చదరపు సెంటీమీటర్ల ఉపరితల వైశాల్యము గల ఘణం యొక్క భుజమును కనుగొనండి? (సెం.మీ.లలో)
   1. 12 2. 20 3. 8 4. 10

129. 7మీ. వ్యాసార్థము, 3 ఎత్తు గల ఒక మూయబడిన స్థూపాకారపు ట్యాంకు ఒక లోహపు రేకుతో చేయబడినది. దీనికి ఎంత పరిమాణం గల లోహపు రేకు అవసరం? (చ.మీ.లలో)
   1. 396 2. 428
   3. 384 4. 440



130. క్రింది వాటిలో సరికాని అంశం?
   1. మొదట్లో అమ్మాయిలు అబ్బాయిల కంటే వేగంగా పెరుగుతారు.
   2. 18 ఏళ్ల వయసుకు నాటికి బాలబాలికలు ఇద్దరు గరిష్ట ఎత్తుకు చేరుకుంటారు.
   3. వ్యక్తుల మధ్య ఎత్తు పెరుగుదలకు శాతంలో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.
   1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
   3. 3 మాత్రమే 4. పైవన్నీ

సూర్య
KADAPA కడప జిల్లా
08- 06 - 2025 ఆదివారం

## శాంతి, ఐక్యతకు ప్రత్యేక బక్రీద్



కడప రూరల్ మేజర్ న్యూస్: శాంతి, ఆనందం, ఐక్యతకు ప్రత్యేక బక్రీద్ పర్వదినం అని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని శనివారం బిల్డప్ వద్ద ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి శ్రీనివాసరెడ్డి సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. ముందుగా పెద్ద దర్గా పీఠాధిపతినే కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపి, ఆయన నుండి ఆశీర్వాదాలు పొందారు.

## మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి - యుటియఫ్ డిమాండ్




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ యుటిఎఫ్ భవన్ నందు జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్ జి టి ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సిలింగ్ కాకుండా మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించాలని తెలిపారు.ఉపాధ్యాయ బదిలీల విషయంలో రాష్ట్ర విద్యా శాఖకు ఏ ఒక్క విషయంలోనూ స్పష్టత లేదని ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన విధంగా కాకుండా ఇష్టం వచ్చిన రీతిలో బదిలీలు నిర్వహించడం జరిగుతున్నదని తెలిపారు. .ప్రిఫరెన్షియల్ క్యాటగిరి సంబంధించి వికలాంగులు, వితంతువులు, విడాకులు పొందిన టీచర్ల పట్ల దుర్మార్గపు విధానాలు తెచ్చి మానసిక క్షోభకు గురి చేస్తున్నారని, బదిలీల విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయం వివాదాస్పదంగా ఉన్నదని, అవగాహన రాహిత్యంతో ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేయడమే లక్ష్యంగా, గత ప్రభుత్వ విధానాలను అనుసరిస్తూ ముందుకు వెళుతున్నట్లుగా ఉందని వారు తెలిపారు. స్కూల్అసిస్టెంట్ టీచర్లను ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా బదిలీ చేయడం, ఇంగ్లీష్ మరియు గణితం ఉపాధ్యాయులను కాంప్లెక్స్ ఉపాధ్యాయుల పేరుతో అభద్రతకు గురి చేయడం, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఎటువంటి పదోన్నతులు కల్పించకపోవడం లాంటి అసంబద్ధ నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని తెలిపారు. చట్టంలో లేని, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించని విషయాలను కనీస సమాచారం తెలియజేయ కుండానే ఇష్టానుసారంగా గంట గంటకు కొత్త మార్గదర్శకాలను జారీ చేస్తూ గజిబిజి గందరగోళంగా బదిలీల ప్రక్రియను ప్రహసనంగా మార్చి వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ అసంబద్ధ బదిలీలను ఆపి ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి హామీ ఇచ్చిన మేరకు ఎస్జిటి ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించి తీరాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివారం డీఈఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఉపాధ్యాయులతో కలిసి నిర్వహిస్తామని తెలిపారు.

## అంగరంగ వైభవంగా జ్యేష్ఠమాసం నరసింహుడి పూజా కార్యక్రమం

### పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



బద్వేల్ మేజర్ న్యూస్.. కడప జిల్లా బద్వేల్ నియోజక వర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లెగ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు జ్యేష్ఠ మాసం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వ హించడం జరిగినది, వచ్చిన భక్తులకు స్వామి అమ్మ వారు ప్రత్యేక అలంకరణలో దర్శనం ఇవ్వడం జరిగింది, తదుపరి ఆలయ నిర్వాహ కులు పెంచలయ్య స్వామి మాట్లాడుతూ స్వయంభూ శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానం నుండి శ్రీ పెనుశిల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి (పెంచలకోన) దేవస్థానం వరకు 15/06/2025 ఆదివారం ఉదయం 5 గంటలకు పాదయాత్ర్ర ప్రారంభమవు తుందని, పాద యాత్రలో పాల్గొనదలచిన బద్వేల్ పట్టణ పరిసర ప్రాంతాల వారు ఆలయం వద్దకు 4:30కి చేరుకోవలసినదిగా, మిగిలిన ప్రాంతాలవారు మీరు మీ(దారి మధ్య లో అయినా మీ ఊరి కి వెసులుబాటును బట్టి )వీలును బట్టి పాదయాత్రలో పాల్గొనవచ్చుని, వసతి,మూడు పుట్ల అన్న ప్రసాదము, తిరిగి మరల మీరు మీ గృహము చేరువరకు వాహన సౌక ర్యం ఏర్పాట్లు చేశామని,తెలియజేశారు, తదుపరి అన్నదాన కైంకర్యం నిర్వహించడం జరిగినది, అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు మడకరవారి పల్లె గ్రామానికి చెందిన పాటూరి వెంకట్ రెడ్డి ధర్మపత్ని గార్లు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొండి వైఖరి వీడి దిగి రాకుంటే నిరసన ఉధృతం

### మూడో రోజుకు చేరిన కార్మికుల నిరసన




ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో ఉన్న ఐసిఎల్ అల్ట్రాటెక్ కంపెనీ ఫ్యాక్టరీ వద్ద ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులు చేస్తున్న నిరసన శనివారం నాటికి మూడో రోజుకు చేరుకుంది . ఐసిఎల్ అల్ట్రాటెక్ కంపెనీ ప్రధాన గేటు వద్ద కార్మికులు తో పాటు కూటమి పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ ఉన్నారు .తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ చేస్తున్న నిరసన కార్యక్రమాలు భాగంగా కార్మికులు పట్ల ఫ్యాక్టరీ యాజమాన్యం మొండి వైఖరి వ్యవహరిస్తుందన్నారు. యాజమాన్యం దిగిరాకుంటే నిరసన కార్యక్రమాలను భవిష్యత్తు కార్యచరణ ప్రకారం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ప్యాకింగ్ ప్లాంట్ కార్మికుల చేస్తున్న నిరసనకు ఎర్రగుంట్ల మండల పరిధిలో ఉన్న కూటమి నేతలు పెద్ద సంఖ్యలో మద్దతు తెలియజేస్తున్నారు. కార్మికులకు ఇబ్బందులు రాకుండా ఫ్యాక్టరీ బయట వారికి కూటమి నాయకులు భోజనాలు కూడా ఏర్పాటు చేస్తూ ఉన్నారు. ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులు కాకుండా మిగతా మెయిన్టెనెన్స్ కార్మికులను లోనికి పోనీవకుండా ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులు అడ్డుకొని నిరసన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులు చేస్తున్న నిరసనతో ఫ్యాక్టరీలో అన్ని పనులు ఆగి పోయినట్లు తెలుస్తోంది. కార్మికుల చేస్తున్న నిరసనకు మద్దతుగా కూటమి నాయకుడు నాగేశ్వర్ రెడ్డి, కత్తి వీర ప్రతాప్ రెడ్డి , మేకల రాజారెడ్డి, విజయ శేఖర్, చిలంకూరు బాలాంకి రెడ్డి, ఇల్లూరు ఉపసర్పంచ్ బాదుల్లా రెడ్డి తోపాటు కోడూరు చిలంకూరు మిగతా గ్రామాలకు చెందిన కూటమి నేతలు కూడా మద్దతు తెలియజేశారు

## షూ షోరూం ప్రారంభించిన శ్రీనివాసరెడ్డి



కడప రూరల్ మేజర్ న్యూస్: కడపలో నూతనంగా ఏర్పాటు చేసిన కోర్ షూ మేకర్స్ దుకాణాన్ని టిడిపి కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు మోడరన్ హై క్వాలిటీ ఫుట్ వేర్ ఎంపికలు అందించేందుకు ఈ షోరూమ్ పెద్ద వేదికగా నిలుస్తుందని అబి.ప్రాయపడ్డారు. ప్రారంభోత్సవ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్రవి పాల్గొన్నారు.

## అదమా కంపెనీ డైరెక్టర్‌కు ఘన సన్మానం



కలసపాడు మేజర్ న్యూస్ అదమా ఇంటర్నేషనల్(ఇజ్రాయెల్ )కంపెనీ ఇండియా డైరెక్టర్ యం. రమేష్ రెడ్డిని శనివారం కడపలో కలసపాడు మండలం, పెండ్లిమర్రికి చెందిన బోయిల్ల రోశిరెడ్డి ఘనంగా సన్మానించారు... ఇటీవల కంపెనీ నూతన డైరెక్టర్ గా రమేష్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం కడపలోని ట్రై విజన్ కంపెనీలో జరిగిన కార్య క్రమంలో రోశిరెడ్డి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడి కుమారుడైన రమేష్ రెడ్డి అంచలంచెలుగా ఎదిగి అంతర్జాతీయ కంపెనీకి డైరెక్టర్గా ఎంపిక కావడం హర్షనీయమన్నారు. ఆయన మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొప్పర్తి ట్రై విజన్ కంపెనీ ఎండియం. నందన్‌రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓయం.రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయుడు కొండా విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## మస్జీదే బుఖారియలో భక్తి శ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు

కడప టౌన్ మేజర్ న్యూస్: నగరంలోని రవీంద్రనగర్‌లో ఉన్న మజ్జిదే బుఖారియలో ఉదయం 6:15 గంటలకు ఘనంగా ఈద్-ఉల్- జుహ ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఖాజీ, మస్జిద్ ఇమామ్ ఓ ఖతిబ్ సయ్యద్ సిరాజుద్దీన్ బుఖారి పండగ విశిష్టత గురించి ఆధ్యాత్మిక సందేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన నృత్యాలు



కడపటౌన్ మేజర్ న్యూస్: బక్రీద్ పండుగ సందర్భంగా కడప శిల్పారామంలోని సాంస్కృతిక కళావేదిక మీద డ్రీం మీడియా వారి సహకారంతో కడప నగరానికి చెందిన ఎన్.విజయశాంతి ముద్రడాన్స్ వారి బృందం వారు అధ్బుతమైన నృత్యాలు ప్రదర్శించారు. తెలుగు సాంప్రదాయ వస్త్ర ధారణతో చిన్నారులు ముచ్చట గొలిపారు. శాస్త్రీయ నృత్యాలులు, పల్లెజానపదాలు, హిందీ పాటలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. బృంద సభ్యుల నృత్యాలు చూస్తూ ప్రేక్షకులు చప్పట్లు చరుస్తూ వారిని ఉత్సాహపరిచారు. కార్యక్రమం శిల్పారామం పరిపాలన అధికారి కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించబడింది